# చైతన్య గళం
తెలుగు దిన పత్రిక

సంచిక :183 సంపుటి : 1 హైదరాబాద్ , రంగారెడ్డి, నాగర్ కర్నూల్ , మహబూబ్‌నగర్ మంగళవారం 06-8 -2024 వెల : .రూ. 5.00









## స్కిల్ యూనివర్సిటీ చైర్మన్‌గా
# ఆనంద్ మహీంద్రా

- స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా నైపుణ్య శిక్షణ
- హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుపుతాం
- ప్రవాసాంధ్రులతో ముఖాముఖిలో సిఎం రేవంత్ రెడ్డి

**05,ఆగష్టు (చైతన్యగళం -హైదరాబాద్,**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ చైర్మన్‌గా ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా వ్యవహరిస్తారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పెట్టుబడుల వేటలో భాగంగా ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి.. న్యూజెర్సీలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. స్కిల్ -మిగతా 2 లో





## డెత్ సెంటర్లుగా
## ఢిల్లీ కోచింగ్ సెంటర్లు

- ముగ్గురు విద్యార్థుల దుర్మరణం ఘటనపై విచారణ
- కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వాలకు సుప్రీం నోటీసులు

**05,ఆగష్టు (చైతన్యగళం -న్యూఢిల్లీ,**
దేశ రాజధాని దిల్లీలో ఓ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్‌లోకి వరద పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన సంచలనంగా మారింది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించిన సుప్రీం కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. దీనిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన న్యాయస్థానం.. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం, దిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ -మిగతా 2 లో



## పరిశ్రమలు పెట్టే యువతకు
## అన్ని విధాల సాయం

- మధిర ఇండస్ట్రియల్ పార్కుకు శంకుస్థాపన
- వ్యవసాయంతో పాటు పరిశ్రమలకు ప్రోత్సాహం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

**05,ఆగష్టు (చైతన్యగళం -ఖమ్మం,**
యువత పరిశ్రమలు పెట్టేందుకు ముందుకొస్తే రుణాలతో పాటు అన్ని వసతులు కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా మధిర నియోజక వర్గంలోని ఎండపల్లిలో ఇండస్ట్రియల్ పార్కు పనులకు భట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మధిరలో ఏర్పాటవుతున్న ఇండస్ట్రియల్ పార్కు రాష్ట్రానికి రోల్ మోడల్‌గా ఉండాలన్నారు. సమాజంలోని అన్ని వర్గాలనూ ప్రోత్సహించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. మధిర పట్టణ విస్తరణకు -మిగతా 2 లో

## సెప్టెంబర్‌లో కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు



### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ,**
జమ్మూ కశ్మీర్‌లో సెప్టెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగంగా సాగేందుకు, ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు -మిగతా 2 లో

# తెలంగాణలో
# ఉప ఎన్నికలు తప్పవు



- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత అనివార్యం
- న్యాయకోవిదులతో బిఆర్ఎస్ బృందం భేటీ
- ప్రకటన విడుదల చేసిన వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**05,ఆగష్టు (చైతన్యగళం -న్యూఢిల్లీ,**
పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత విషయంలో న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ మేరకు ఢిల్లీలోని పలువురు ప్రముఖ న్యాయ కోవిదులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుల బృందం చర్చలు జరిపింది. అటు రాజ్యాంగ నిపుణులతోనూ ఇవ్వాళ పార్టీ ప్రతినిధి బృందం సమావేశమైంది. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు తప్పదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. -మిగతా 2 లో



## రాష్ట్ర వ్యాప్తంగా ముగిసిన డీఎస్‌సీ పరీక్షలు


**హైదరాబాద్,**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్‌సీ పరీక్షలు సోమవారంతో ప్రశాంతంగా ముగిశాయి. గత నెల 18న ప్రారంభం అయిన డీఎస్‌సీ పరీక్షలు ముగిశాయి. మొత్తం 11,062 టీచర్ పోస్టుల భర్తీకి విద్యా శాఖ డీఎస్‌సీ నిర్వహించింది. ఈ నెలాఖరులో ఫలితాలు విడుదల చేసే ఆలోచనలో అధికారులు ఉన్నారు. ప్రాథమిక కీని విడుదల చేసి అభ్యంతరాలను -మిగతా 2 లో

# బంగ్లా పరిణామాలతో
# భారత్ అప్రమత్తం



- సరిహద్దుల్లో బలగాల మోహరింపు
- ఢాకాకు విమాన, రైలు సర్వీసుల నిలిపివేత
- హసీనా ఇంటిని దోచేసని ఆందోళనకారులు

**05,ఆగష్టు (చైతన్యగళం -ఢాకా,**
బంగ్లాదేశ్ లో రిజర్వేషన్ ఆందోళన పతాక స్థాయికి చేరుకోవడం, ప్రధాని షేక్ హసీనా అధికార నివాసంపై ఉవ్వెత్తున ఆందోళనకారులు దాడి చేయడం, దీనికి కొద్ది క్షణాలకు ముందే ఆమె తన పదవికి రాజీనామా చేసి సి-130 ఆర్మీ ఎయిర్‌క్రాఫ్ట్‌లో దేశం విడిచిపెట్టడం వంటి పరిణామాలు శరవేగంగా చోటుచేసుకున్న క్రమంలో ఆర్మీ చీఫ్ వాకరుజ్జమాన్ దేశంలో -మిగతా 2 లో



## పోరాడి ఓడిన భారత స్టార్ లక్ష్యసేన్

- ఆక్సెల్సెన్ చేతిలో ఓటమితో ఫైనల్స్ ఆశలు గల్లంతు

**ప్యారిస్,**
పారిస్ ఒలింపిక్స్‌లో భారత బ్యాడ్మింటన్ స్టార్ లక్ష్యసేన్ నిరాశపర్చాడు. పతకం ఆశలను వమ్ము చేశాడు. బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో విభాగంలో సెమీఫైనల్స్‌లో ప్రపంచ నెంబర్ 2 ర్యాంకర్ విక్టర్ ఆక్సెల్సెన్ చేతిలో ఓటమితో ఫైనల్స్ ఆశలు చేజార్చుకున్న లక్ష్యసేన్.. కాంస్య పతకం కోసం సోమవారం -మిగతా 2 లో



## కవిత రెగ్యులర్ బెయిల్ విచారణ

### 7కు వాయిదా వేసిన రౌస్ అవెన్యూకోర్టు

**05,ఆగష్టు (చైతన్యగళం -న్యూఢిల్లీ,**
దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇప్పట్లో తీహార్ జైలు నుంచి బయటికి వచ్చే మార్గాలు ఏ మాత్రం కనిపించట్లేదు. ఇప్పటికే బెయిల్ పిటిషన్‌ను పలుమార్లు పక్కన పెట్టిన రౌస్ అవెన్యూ కోర్టు.. సోమవారం నాడు డీఫాల్ట్ బెయిల్ పిటిషన్ విచారణను వాయిదా వేసింది. -మిగతా 2 లో

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి






**-మొక్కలు పెంచండి పర్యావరణాన్ని పరిరక్షించండి**
**-స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి**
**- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి**

వనపర్తి ఆగస్టు 5 (చైతన్య గళం):
రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి మున్సిపాలిటీల్లో పరిశుభ్రత, మొక్కలు ఆటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి పిలుపునిచ్చారు. ఆగష్టు 5 నుండి 9 వ తేది వరకు 5 రోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాల బారిన పడకుండా కాపాడుకొవచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. 33 శాతంగా ఉండాల్సిన అటవీ చెట్లు కొట్టేయడం వల్ల గణనీయంగా పడిపోయింది అన్నారు. తద్వారా వన్నుర్తి జిల్లాలో సరైన వర్షాలు పడటం లేదని చెప్పారు. పశ్చిమ కనుమల్లో అటవీ శాతం ఎక్కువగా ఉండటం వల్ల మహారాష్ట్ర, కర్నాటకలో కురుస్తున్న వర్షాలకు కృష్ణ నది ప్రవాహం వస్తుందన్నారు. నల్లమల అటవీప్రాంతంలో చాల వరకు చెట్లు నరికివేయడం వల్ల ఇక్కడ వర్షాలు లేవన్నారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో స్వచ్ఛదనంతో పాటు విరివిగా మొక్కలు నాటి పచ్చదనం పెంచాలనే ఉద్దేశ్యంతో 5 రోజుల పాటు ఈ కార్యక్రమం చేపడుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వనపర్తి జిల్లాలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని షెడ్యూల్ వారీగా రోజుకో కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి పెట్టీ 5 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించిందన్నారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో ప్రతి రోజూ చెత్త సేకరణ, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతుందన్నారు. ప్రజలు సైతం తమ ఇళ్ళలో, పరిసరాల్లో పరిశుభ్రం చేసుకొని స్థలం ఉన్న ప్రతిచోటా మొక్కలు నాటాలని తద్వారా జిల్లాలో అటవీ శాతాన్ని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయాన్నే ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానం నుండి పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో మొక్కలు నాటి శ్రమదానం చేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, జిల్లా అధికారులు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, మహిళా సమాఖ్య సభ్యులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



వెల్దండ ఆగస్టు 5 (చైతన్య గళం):
అనారోగ్యంతో మృతి చెందిన జంగిలి మొగులమ్మ కుటుంబానికి 10000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్... వెల్దండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుడు మాజీ వార్డు సభ్యులు జంగిలి ప్రసాద్ వాళ్ళ అమ్మ అనారోగ్యంతో పది రోజుల క్రితం మృతి చెందింది ఈ విషయం తెలుసుకున్న స్థానిక మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ దశదిన కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి తన వ్యక్తిగతంగా కుటుంబ సభ్యులకు 10000 ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్లా మధుసూదన్ రెడ్డి జంగిలి యాదగిరి జంగిలి ఆనంద్ పోలే అశోక్ జంగిలి ప్రవీణ్ జంగిలి యాదగిరి జోగు రవికుమార్ శేఖర్ శ్రీను ముదిరాజ్

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన చిన్నారెడ్డి



వనపర్తి ఆగస్టు 5 (చైతన్య గళం):
తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి వనపర్తి పట్టణం లోని తన నివాసంలో నియోజకవర్గంలోని 7 మండలాల నుండి 36 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి అని, పేదలకు ప్రభుత్వ ఫలాలు అందినప్పుడే తమ ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని చిన్నారెడ్డి అన్నారు.

## తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకుడు మృతి

**-నివాళులర్పించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**



వనపర్తి ఆగస్టు 5 (చైతన్య గళం):
తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన వనపర్తి మండలం చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి ఉద్యమ కారుడు ఉదయ్ కుమార్ చారి సోమవారం సాయంత్రం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ వనపర్తి జిల్లా ఆసుపత్రిలో ని మార్చురీలో ఉన్న యువ నాయకుడు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడికి తల్లిదండ్రులతో పాటు భార్య జ్యోతి కుమారుడు ,కుమార్తె ఉన్నారని వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటారని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఎమ్మెల్యే తో పాటు వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అన్న దానం మహా దానం




కడ్తాల్ ఆగస్టు 5 (చైతన్య గళం):
లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో కడ్తాల్ బస్టాండ్ లో లయన్స్ క్లబ్ LCIF ఏరియా లీడర్ MD 320A లయన్ ఎస్ నరేందర్ రెడ్డి వారి కూతురు మన్మిత రెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన లయన్స్ క్లబ్ మాజీ డిస్టిక్ గవర్నర్ జి చెన్న కిషన్ రెడ్డి తో కలిసి క్లబ్ అధ్యక్షులు లయన్ పసుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అన్నదానం మహాదానం అని ఆయన అన్నారు ఆకలితో అలమటిస్తున్న నిరుపేదలకు బాటసారులకు ప్రయాణికులకు ఆకలి తీర్చడమే లయన్స్ క్లబ్ లక్ష్యమని ఆయన అన్నారు మానవసేవే మాధవసేవాని మాధవ సేవ అని సేవా కార్యక్రమాలకు తమకు సహకరిస్తున్న క్లబ్ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు ఈ అన్నదాన కార్యక్రమంలో 350 నుండి 400 మంది వరకు అన్నం ఏర్పాట్లు చేసినట్లు క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్స్ కే రాంరెడ్డి, బండెల రామచంద్రారెడ్డి, కార్యదర్శి దునాదుల మహేష్, జూలూరి రమేష్ ,క్లబ్ సభ్యులు గుదే రాజేందర్ బిచా నాయక్ గంప శీను ఉపాధ్యక్షులు కే గోవర్ధన్ రెడ్డి లాయక్ అలీ, రమేష్ రాజు క్లబ్ పిఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర దేవస్థానం అన్నదానంలో ఆకలి కోత



అచ్చంపేట ఆగస్టు 5 (చైతన్య గళం):
పాలకమండలి చైర్మన్ లేకపోవడం దీనికి అంతటికి కారణమా.శ్రీశైలం ఉత్తర ద్వారం అచ్చంపేట. ఉమామహేశ్వర క్షేత్రంలో అన్నదానం నిర్వహణలో ఆకలి కోతతో కొంతమంది అర్ధాకలితో కొంతమంది భక్తులు వెనుదిరిగి వెళ్ళిపోతున్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది. సోమవారం ఉమామహేశ్వర క్షేత్రానికి భక్తులు అధికంగా రావడం పట్ల అన్నదాన క్షేత్రం దగ్గర భక్తులకు ఉచిత అన్నదానం లో ఆకలితో అలమటిస్తూ నిరాశగా వేను తిరిగి వెళ్లిపోయ్యమని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు ఆది, సోమవారాల్లో 200 నుండి 300 మంది భక్తులకు అన్నం లేక నిరాశతో ఆకలితో అలమటిస్తూ వెళ్లడం జరిగింది అని భక్తులు వాపోయారు.

## గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వం నేటి నుంచి స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ**




అచ్చంపేట ఆగస్టు 5 (చైతన్య గళం):
ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంపై నేడు ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు కోరారు. గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుపర్చాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి స్వచ్ఛదనం, పచ్చదానం కార్యక్రమ0 ఈ నెల 6న తాగునీటిని అందించే ట్యాంకుల శుభ్రత, క్లోరినేషన్, ఇంకుడు గుంతల ఏర్పాటు, చెరువులను సంరక్షణ, కలుషితం కాకుండా చూడటం, 7న గ్రామాలు, పట్టణాల్లోని ముంపు ప్రాంతాల్లో మురుగా నీరు నిలువకుండా చర్యలు తీసుకోవడం, మురుగునీటి గుంతలను పూడ్చటం, 8న సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడం, వీధి కుక్కలను యానిమల్ బర్త్ కంట్రోల్‌కు తరలించడం, ఇళ్లలో నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయడం, 9న శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి వాటిని తొలగించే చర్యల చూపట్టడం, రోడ్లకు ఇరువైపులా ఎండిపోయిన చెట్లను తీసేయడం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నారు. అలాగే ప్రతి మంగళ, శుక్రవారాన్ని డ్రై డేగా పాటించడంపై ప్రజల్లో అవగాహన కల్పించనున్నారు. రోజువారీగా చేపట్టే ప్రత్యేక కార్యక్రమాల్లో ప్రభుత్వ విభాగాలతోపాటు స్థానిక నాయకులు, యువకులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

## వెల్దండ మండలంలో గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యం



వెల్దండ ఆగస్టు 5 (చైతన్య గళం):
ఈరోజు వెల్దండ మండలం MG కాలనీ తాండ గ్రామపంచాయతీ శివారు లోని జ్యోత్యనాయక్ తండ సమీపంలో సుమారు 60 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాల వయసు గుర్తుతెలియని వ్యక్తి మృతదేహము కుళ్లిపోయిన స్థితిలో స్థానికులు గుర్తించి, ఇట్టి మృతుడు గత పది రోజుల నుంచి పోతేపల్లి ఎంజి కాలనీ తండా పరిసర ప్రాంతాలలో తిరుగుతూ కనిపించాడు అనే స్థానికులు చెప్తున్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వెల్దండ ఎస్సై కురుమూర్తివిచారణ చేస్తున్నం అని చెప్పారు.ఇట్టి మృతదేహని కల్వకుర్తి మార్చి రోజుకి పంపింరు.

# కే ఎల్ ఐ డి 82 కాల్వను పరిశీలించిన డిప్యూటీ ఈఈ సమ్మయ్య.



వెల్దండ ఆగస్టు 5 (చైతన్య గళం): మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామ రెవెన్యూ శివారు లో కె ఎల్ ఐ డి 82 కాల్వ పనులను కేఎల్ఐ డిప్యూటీ ఈ ఈ సమ్మయ్య సోమవారం పరిశీలించారు.. చెదురుపల్లి గ్రామ శివారులో ఉన్న తిరుపతి చెరువులోకి గతంలో కేఎల్ఐ ద్వారా కాల్వను తెంపి నీటిని విడుదల చేసేవారని అయితే చెరువులోకి నీటిని విడుదల చేసేందుకు కాల్వకు తూమును నిర్మించాలని గ్రామ కాంగ్రెస్ నాయకుడు జక్కుల శ్రీనివాస్ యాదవ్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు దీంతో ఆయన ఆదేశాల మేరకు డిప్యూటీ ఈఈ సమ్మయ్య సోమవారం కాల్వను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చేదురువెల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్ ఉన్నారు..

# స్వచ్ఛదనం-పచ్చదనం ప్రారంభోత్సవం



ఇబ్రహీంపట్నం ఆగస్టు 5 (చైతన్య గళం): తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు సోమవారం ఇబ్రహీంపట్నం నియోజికవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామంలో ర్యాలీ నిర్వహించి అనంతరం గాయత్రినగర్ శ్రీ సాయిబాబ మందిరం ముందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ గ్రామ ప్రత్యక అధికారి రవీందర్ దత్తు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి గ్రామ పెద్దలు ఏళ్ల బాల్ రెడ్డి ఏళ్ల నరేందర్ రెడ్డి పాలెం శ్రీనివాస్ గౌడ్..మాజీ సర్పంచ్ సిలివేరు యాదయ్య తుమ్మల పల్లి భూపాల్ రెడ్డి..కావలి నరసింహ ముదిరాజ్..బూస కుమార్ ముదిరాజ్ గ్రామ పంచాయితీ కార్యదర్శి సూరిబాబు తో పాటు గ్రామ పంచాయితీ సిబ్బంది..ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్సుకు ఎంపికైన మోజెర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులు



వనపర్తి ఆగస్టు 5 (చైతన్య గళం): వనపర్తి జిల్లాలో నిర్వహించిన నేషనల్ జావలిన్ డే సందర్భంగా జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు 29 /7 /2024 రోజు శ్రీ బాలకృష్ణయ్య క్రీడా ప్రాంగణంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో పాల్గొన్న మోజర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులు వివిధ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ప్రథమ మరియు ద్వితీయ స్థానాలను సాధించారు. U/20 బాలుర విభాగంలో 400 మీటర్ పరుగులో Mr. A ధనరాజ్ ప్రథమ స్థానం. బాలికల విభాగంలో 400 మీటర్ పరుగులో Ms. V. భారతి ప్రథమ స్థానం. పురుషుల విభాగంలో 100 మీటర్ పరుగులో Mr. ఎం.ఏ పర్వేజ్ ప్రథమ స్థానం. మహిళల విభాగంలో 100 మీటర్ మరియు 400 మీటర్ పరుగులో Ms. ఎస్ సంతోష ప్రథమ స్థానంలో నిలిచారు. విజేతలు ఈనెల 7వ తేదీన హైదరాబాదులోని సరూర్ నగర్ స్టేడియంలో జరగబోయే జావలిన్ డే పురస్కరించుకొని తెలంగాణ రాష్ట తెలంగాణ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని అలాగే రాష్ట్రస్థాయిలో జరగబోయే పోటీలలో కళాశాలకు మరియు వనపర్తి జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ఏ డాక్టర్ రాజశేఖర్ ఓ ఎ యం డాక్టర్ షహనాజ్ గారు ఫిజికల్ డైరెక్టర్ మహేష్ లు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బ తీయొద్దు



ఇబ్రహీంపట్నం ఆగస్టు 5 (చైతన్య గళం): తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పునకు తెలంగాణ ముఖ్యమంత్రి ప్రతిపాదించడం సరైనది కాదని ఇబ్రహీంపట్నం ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు పసునూరి వినోద్ కుమార్ గుప్త అన్నారు. ఏ పార్టీలు కూడా అంగీకరించిని వారిపై శాంతియుతంగా ఉద్యమాలు చేస్తామని పొట్టి శ్రీరాములు పేరు మార్పు ఎట్టి పరిస్థితిలో ఒప్పుకునేది లేదని వైశ్యులంతా ఏకతాటిపై వచ్చి సంఘటిత పోరాటం చేయాలని వినోద్ కుమార్ గుప్త పిలుపునిచ్చారు. సురవరం ప్రతాప్ రెడ్డి పేరును ఒక యూనివర్సిటీ కి పెట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ని ఒక ప్రకటన లో కోరారు.


# గ్రీనరీ పెంపు లక్ష్యంగా స్వచ్ఛదనం-పచ్చదనం

## -రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి




తుర్కయాంజల్ ఆగస్టు 5 (చైతన్య గళం): ఈ నెల ఐదు నుంచి తొమ్మిది వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛదనం – పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా రోడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి తుర్కయాంజల్ మున్సిపల్ చైర్మన్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల తో కలిసి స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని తుర్క యంజాల్ లో ప్రారంభించారు. అనంతరం ఇంటి ఇంటికి తిరిగి ప్రజలతో మమేకమై పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. చెత్తను తొలగించి, మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి, త్రాగునీరు కలుషితం కాకుండా, మురుగు ఉండకుండా చర్యలు తీసుకోవాలి అని అధికారులకు తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకంతో వచ్చే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ప్రజా ప్రతినిధులతో పాటు, యువజన స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో ఖాళీ స్థలాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఏఐసిసి అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెరవేర్చిన ఎమ్మెల్యే కాసిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి ఆగస్టు 5 (చైతన్య గళం): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ కల్వకుర్తి మండలంలో ని జిల్లెల్ల గ్రామంలో పర్యటించిన సందర్భంగా పలువురు గ్రామస్తులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఒక ఆటో కార్మికుడు కుమ్మరి నితిన్ అనే యువకునితో మాట్లాడి ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో రాహుల్ గాంధీ సొంతం డబ్బుతో ఆటో ఇప్పిస్తామని ఆరోజు హామీ ఇవ్వడంతో ఈరోజుఎమ్మెల్యే కాసిరెడ్డి నారాయణరెడ్డి కుమ్మరి నితిన్ కు ఆటో ఇప్పించారు ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, సీనియర్ నాయకులు బృంగి ఆనంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదింటి ఆడ బిడ్డలకు కల్యాణ లక్ష్మీ పథకం ఎంతో ఉపయోగం

## -ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

## -101 మంది లబ్ది దారులకు చెక్కులు పంపిణీ



కల్వకుర్తి ఆగస్టు 5 (చైతన్య గళం): పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగపడుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్వకుర్తి మండల, మున్సిపాలిటీలోని వివిధ గ్రామాలకు చెందిన 101 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డివో శ్రీను నాయక్,మాజీ జడ్పీ వైస్ చైర్మన్, పీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్,మరియు మున్సిపల్ కౌన్సిలర్స్,ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదన -పచ్చదనం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక్,



రంగారెడ్డి ఆగస్టు 5 (చైతన్య గళం): మన ముందు తరాల బాగు కోసమే తెలంగాణ ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టినట్లు.. వనమహోత్సవం కార్యక్రమంలో విరివిగా మొక్కలు నాటి అడవుల విస్తీర్ణాన్ని పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక్ అన్నారు.ఇబ్రహీంపట్నం పురపాలక సంఘంలో చెట్లు నాటి విద్యార్థులతో కలిసి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక్, మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు , ఆర్టీవో అనంతరెడ్డి, కమిషనర్ రవీందర్ సాగర్ సమక్షంలో పురపాలక సంఘం పరిధిలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో విద్యార్థులు మరియు లెక్చరర్స్ తో కలిసి చెట్లను నాటి, మున్సిపల్ సిబ్బందితో చెత్తాచెదారం తొలగించడం జరిగింది. మొక్కలు నాటడం, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు చేపట్టడం మంచినీటి సరఫరా పటిష్టంగా చేపట్టడం రోడ్లపై ఏర్పడిన గుంతలను పూర్చడం, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడిలలో పారిశుద్ధ్య కార్యక్రమము నిర్వహించడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్స్, ఆకుల మమత ఆనంద్,నీలం శ్వేత బాలు, పురపాలక సిబ్బంది,స్వయ సహాయక సంఘాల మహిళలు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



కడ్తాల్ ఆగస్టు 5 (చైతన్య గళం): పర్యావరణ పరిరక్షణ, వాతావరణ కాలుష్య నివారణ కోసం ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని కడ్తల్ మండల ప్రత్యేక అధికారి రామేశ్వరీ దేవి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో స్థానిక నాయకులు, అధికారులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. వారు మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలని అన్ని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్థలాల్లో మొక్కలు నాటాలని పేర్కొన్నారు. అందరు బాధ్యతగా పరిగణించాలని, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, యువకులు సమన్వయంతో మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్, మాజీ సర్పంచ్ గుడురు లక్ష్మీ నరసింహ రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు గుడురు శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు అరుణ, జంగయ్య, ఉపాధ్యాయ బృందం, ఏపీఎం రజిని, అంగన్వాడీ టీచర్లు, నాయకులు గణేష్ గౌడ్, రాజేష్, పాండు, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు



అచ్చంపేట ఆగస్టు 5 (చైతన్య గళం): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పదవ సెంటర్లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు భాగంగా టంగాపూర్ 10వ సెంటర్ పరిధిలో గృహ సందర్శన అంగన్వాడి టీచర్ సంధ్య చేయడం జరిగింది బిడ్డ బరువు (మ్యం) గుర్తించడం జరిగింది ప్రభుత్వం లోప పోషణ ఉన్న బిడ్డలకు కావలసిన పౌష్టికాహారం ఇవ్వడం జరిగింది. బరువు తక్కువగా ఉన్న పిల్లలకు సమయానుకూలంగా బాలామృతం + ఇవ్వడం జరిగింది. వివరించడం జరిగింది. తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే బిడ్డకు బంగారు భవిష్యత్తు ఇచ్చిన వారం అవుతామని అంగన్వాడి టీచర్ సంధ్య అన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు.

# బంజారాల బతుకమ్మ తీజ్

## MLA కసిరెడ్డి నారాయణరెడ్డి



తలకొండపల్లి ఆగస్టు 5 (చైతన్య గళం): బంజారాల బతుకమ్మ తీజ్ పండగ ఉత్సవాలను తలకొండపల్లి మండలం పడమటి తాండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తాళ్ళగుట్ట తాండ తో సోమవారం ఘనంగా నిర్వహించారు,తీజ్ పండుగ వేడుకల్లో కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గిరిజన చిన్నరీలతో, మహిళలతో కలిసి ఆడి పాడారు. తీజ్ పండగ సందర్భంగా గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని గిరిజనులు నృత్యం చేశారు. ప్రకృతిని ఆరాధిస్తూ గొప్పగా పూజించే తీజ్ ఉత్సవాల్లో పాల్గొని, గిరిజనులందరికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తీజ్ ఉత్సవాలు జరుపుకోవడం ఆనందనీయమని, గిరిజన సాంప్రదాయాలతో పండుగను ఘనంగా నిర్వహించుకోవడం గొప్ప అనుభూతినిచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాండ గిరిజన నాయకులు. చిన్నారిలు. మహిళలు. యూవకులు తదితరులు పాల్గొన్నారు

# పంది వెంకట్రాంరెడ్డి మృదు స్వభావి

**-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**-జడ్పీటిసి నిధుల ద్వారా జరిగిన అభివృద్ధి పనులకు ప్రొసిడింగ్ ఇచ్చిన ఎమ్మెల్యే**



**షాద్ నగర్ ఆగస్టు 5** (చైతన్యగళం): ఫరూక్నగర్ మండలం మాజీ జెడ్పీటిసి సభ్యులు పంది వెంకటరామిరెడ్డి ఎంతో మంచివారు, మృదు స్వభావి అని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. సోమవారం ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా జెడ్పీటిసి వెంకట్రాంరెడ్డి నిధుల ద్వారా మంజూరైన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రొసిడింగ్ లను సంబంధిత గ్రామాల నాయకులకు అందజేయడం జరిగింది. మంజూరైన పనులలో మండోనిరాయి గ్రామ పంచాయతీలోని మేళ గూడ తండా ప్రైమరీ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 3.00 లక్షలు, అలాగే మధురాపూర్ రైతు వేదికకు మంచినీటి సౌకర్యం కల్పించడం 2.00 లక్షలు, బూర్గుల రైతు వేదికకు మంచి నీటి సౌకర్యాల కల్పించుట 2.00 లక్షలు, ఏలికట్ట రైతువేదికకు మంచినీటి సౌకర్యం కల్పించడం 2.00 లక్షలు, మహిళా సంఘం బిల్డింగ్ అన్నారం 10 లక్షలు, మహిళా సంఘం బిల్డింగ్ ఏలికట్ట 10 లక్షలు, సిసి రోడ్ పీర్లగూడ 3 లక్షలు, సిసి రోడ్ చెవులపల్లి నాలుగు లక్షల మొత్తం 36 లక్షలు ప్రొవిజన్స్ అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ జెడ్పీటిసి సూర్యప్రకాష్, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, రాఘవేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పూజిత ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గంట శరత్ కుమార్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 5,**(చైతన్యగళం): నిజాంపేట్ పూజిత ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో గంట శరత్ చౌదరి, ప్యానల్ 9 మంది అభ్యర్థులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గంట శరత్ కుమార్ మాట్లాడుతూ కాలనీలలో ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. అదేవిధంగా ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కాలనీ అభివృద్ధికి అసోసియేషన్ తరపున కృషి చేస్తానని అన్నారు. అనంతరం సభ్యులు అధ్యక్షుడిగా ఎన్నికైన గంట శ్రీనివాస్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా చంద్రకాంత్ జన్మదిన వేడుకలు



**బాలానగర్ ఆగస్టు 5** (చైతన్యగళం): బాలానగర్ మండలం బోడజానంపేట గ్రామానికి చెందిన చంద్రకాంత్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మణ్ నాయక్, భోడజానం పేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బాలయ్య, సుప్ప ప్రకాష్ తదితరుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి సన్మానం చేసి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే భోడజానం పేట గ్రామంలో పలువురు యువకుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమంలో నిర్వహించి వేడుకలు జరిపినట్లు వెల్లడించారు.

## దత్తత గ్రామానికి పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి సీతక్క





**ములుగు జిల్లా ఆగస్టు 5, 2024:** వెంకటాపురం మండలం నంది పహాడ్ గొత్తికోయ గ్రామంలో అడామా సంస్థ నిర్మాణ్ ఎంజీవో సహకారంతో అభివృద్ధి చేసిన దత్తత గ్రామంలో అనేక అభివృద్ధి పనులకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క శ్రీకారం చుట్టారు. స్వచ్ఛమైన తాగునీటి కోసం బోర్‌వెల్, వాటర్ ట్యాంక్, 4 కమ్యూనిటీ టాయిలెట్లు, షెడ్, 10 వీధి లైట్లు, జంతువుల కోసం 2 నీళ్ల ట్యాంకులు మరియు 20 కుటుంబాలకు లైటింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేసింది. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ మరియు ఓఎస్డీ మహేశ్ బాబా సాహెబ్ గీతే సమక్షంలో ఈ పనులను మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మంత్రి సీతక్క స్వచ్ఛంద సంస్థల సహకారం గ్రామీణ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ములుగు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అధికారుల కృషి అభినందనీయమని తెలిపారు. దట్టమైన అటవీ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు స్వచ్ఛత పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించడం అత్యవసరం అని ఆమె అభిప్రాయపడ్డారు. అడామా కంపెనీ యాజమాన్యం నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గ్రామ సభలో గ్రామస్థుల అభిప్రాయాలను స్వీకరించి, వారి అవసరాలకు అనుగుణంగా ఈ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.

## స్వచ్ఛదనం పచ్చదనంలో ప్రతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలి

**-పచ్చని చెట్లతోనే ప్రగతి సాధ్యమవుతుందని నాయకుల వెల్లడి**





**బాలానగర్ ఆగస్టు 5** (చైతన్యగళం): పచ్చదనం పరిశుభ్రతకు ప్రజలు ప్రాధాన్యత ఇవ్వాలని, చెట్లను పెంచి ఆరోగ్యానికి పంచాలని నేరళ్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఖలీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కే సుధాకర్ గౌడ్ తదితరులు పేర్కొన్నారు. సోమవారం ఈ మేరకు బాలనగర్ మండల పరిధిలోని నేరళ్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి మొక్కల పెంపకం వలన కలిగే లాభాలు, ఆరోగ్య లాభాలు, పర్యావరణ లాభలను గ్రామ ప్రజలకు వివరిస్తూ చైతన్య పరచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం దివాకర్, ఉపాధ్యాయులు కొర్ర నారాయణ, ప్రతిమ, మాధవి, శైలజ తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**-దేవుని గుట్ట తండా మాజీ సర్పంచ్ రాములు నాయక్**



**ఆగస్టు 5** (చైతన్యగళం): **జడ్చర్ల**
నేటి మొక్కలే రేపటి వృక్షాలని, మొక్కలు నాటి పరిరక్షిస్తే అవి మనకు ప్రాణ వాయువులు అవుతాయని దేవుని గుట్ట తండా మాజీ సర్పంచ్ రాములు నాయక్ పేర్కొన్నారు. సోమవారం ఈ మేరకు మండల పరిధిలోని దేవుని గుట్ట తండాలో రాములు నాయక్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఉదయ్, స్కూల్ టీచర్, ప్రైమరీ స్కూల్ టీచర్ రోజా రాణి, అంగన్వాడీ టీచర్ యాదమ్మ, ఆశా వర్కర్ కవిత, గ్రామ ప్రజలు కార్యకర్తలు రవి, శ్రీను, తార్య, రవి, బాబు, రమేష్, చందర్, బుచ్చా తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

**-లావుడ్య శివ నాయక్ ఆధ్వర్యంలోఎమ్మెల్యేకు గజామాలతో సత్కారం**





**బాలానగర్ ఆగస్టు 5** (చైతన్యగళం): జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అని మాచారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు లావుడ్య శివనాయక్ తదితరులు పేర్కొన్నారు. సోమవారం ఈ మేరకు బాలనగర్ మండల పరిధిలోని ఉడిత్యల పి ఆర్ రోడ్ నుండి మాచారం గ్రామం వరకు కోటి యాభై లక్షల రూపాయలతో నిర్మించబోయే బీటి రోడ్డుకు ఎమ్మెల్యే స్థానికులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తమ గ్రామానికి గత పదేళ్ల కాలంలో జరగని బీటి రోడ్ నిర్మాణానికి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి చొరవతో శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా భారీ గజమాలతో శివనాయక్ ఆధ్వర్యంలో గ్రామస్తులు, యువకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లావుడ్యా శివ నాయక్, శంకర్ నాయక్, బద్రు నాయక్, కిమ్య నాయక్, బాసు, రవి, సుప్ప రాజేందర్, సర్వాని జగన్ సుప్ప మహేష్, రవి నాయక్, లక్ష్మణ్ నాయక్, రమేష్, సుప్ప మధుసూదన్, రాజు నాయక్, సుప్ప శ్రీను, లింగ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి న్యాయం చేయాల్సిందే



**బాలానగర్ ఆగస్టు 5** (చైతన్యగళం): దొంగ తనం చేసిందనే నెపంతో షాద్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీ లోని సునీత, ఆమె భర్త బీమయ్య, వారి కుమారుడిని గత రెండు రోజులుగా స్థానిక పోలీస్ స్టేషన్ లో రాత్రి 9.00 గంటల నుండి ఉదయం 2.00 వరకు థర్డ్ డిగ్రీ ప్రయోగించి తీవ్రముగా గాయ పరిచిన సదరు బాధితురాలికి న్యాయం చేయాల్సిన అవసరం ఉందని బీ ఎన్ ఎస్ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ముద్ధం శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలీస్ అధికారి డి ఐ (డిటెక్టివ్ ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్), మరో నలుగురు పోలీస్ సిబ్బందిని సస్పెండ్ చేసి, చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న బాధిత మహిళ సునీత, ఆమె భర్త బిమయ్య, కుమారుడిని కలసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ ల పైన పోలీసులు జులుం చేస్తే సహించేది లేదన్నారు. బాధిత కుటుంబానికి వైద్య ఖర్చులు,10 లక్షల రూ ౦ ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్తు లో దళితులపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందుల పాలుచేస్తే రాష్ట్ర పోలీస్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ముద్దమ్ శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు కరాటే రవి, చెన్నయ్య, భూపాల్, యాదగిరి, నరసింహ తదితరులు ఉన్నారు.

## గంజాయి,నాటు సారా విక్రయిస్తే చర్యలు తప్పవు.



**కడ్తల్ 5, ఆగస్ట్** (చైతన్యగళం): ఆమనగల్లు ఎక్సైజ్ పరిధిలోనాటు సారాయి, గంజాయి మరియు మత్తు పదార్థాలపై ఎక్సైజ్ సి ఐ భద్యానాథ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. నాటు సారా, గంజాయి విక్రయిస్తే జైలు తప్పదు అని ఆయన హెచ్చరించారు.ఆమనగల్లు ,కడ్తల్, తలకొండపల్లి & మాడుగులు మండలాల్లో ఫంక్షన్ హాల్స్,ఫామ్ హౌసెస్ & రిసార్ట్స్ తప్పకుండా ఈవెంట్ పర్మిట్ తీసుకున్న తరువాత మద్యాన్ని అనుమతించాలి అని అన్నారు.పర్మిషన్ తీసుకొని ఎడల అట్టి మద్యం సీజ్ చేసి ఫంక్షన్ హాల్ యజమానిపై ఫంక్షన్ జరుపుతున్న వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీటిసి దశరథ నాయక్, మాజీ ఎంపీపీ కమిలి మోత్య తదితరులు పాల్గొన్నారు.